కథ

# రియలైజ్

## – నసీరుద్దీన మెహ్మూద్

ఇంటి గుమ్మంలోకి అడుగుపెట్టిన ప్రదీప్‌కు, భార్య వసంత ఎదురైంది.

'ఏమిటీ, ఇంత ఆలస్యమా...?" ప్రదీప్ చేతిలోని టిఫిన్ బ్యాగ్‌ను అందుకుంటూ అడిగింది.

"ఈ రోజు ఆఫీసులో మా ఎంప్లాయీస్ యూనియన్ తరుపున జనరల్ బాడీ మీటింగ్ జరిగింది..." ఆలస్యానికి కారణాలు వెతుక్కోకుండా చెప్పాడు ప్రదీప్.

"మీటింగ్... మీటింగ్...మీటింగ్...? ఎప్పుడూ మీటింగులేనా? డాడీ వచ్చి షాపింగ్‌కు తీసుకు వెళ్ళతారని ఇప్పటి వరకు పిల్లలు వెయిటింగ్ చేసి చేసి అలిసిపోయారు" వసంతకు ఆవేశం వచ్చేసింది.

"కంపెనీ మనుగడకే ప్రమాదమేర్పడిందని మేము భయాందోళనలో ఉంటే, నీకు షాపింగ్‌ల ఆలోచన తట్టిందా? " ఇంటి లోపలికి అడుగుపెడుతూ అన్నాడు.

ఎప్పుడు విన్నా కంపెనీకి ప్రమాదం?... కంపెనీకి ప్రమాదం? ఇవి తప్పించి మీకు వేరే ఏదీ పట్టన ట్టుంది. కంపెనీకి ఏదో అయిపోతుందన్నట్టుగా, ఉద్యోగాలు పోతున్నట్టుగా ఫీల్ అవుతూ వుంటారు. ఈ విషయాలు పది సంవత్సరాల నుంచీ వింటూ వస్తున్నా..." టిఫిన్ బ్యాగ్ నుంచి బాక్స్‌ను వేరు చేస్తూ అంది వసంత.

"నీకు తెలియదు వసంతా...! అప్పటి పరిస్థితులు వేరు, ఇప్పుడున్న పరిస్థితి వేరు. నేటి పాలకులు ప్రపంచబ్యాంక్, ఐ.ఎం.ఎఫ్.ల వంటి భారీ సంస్థల ఆదేశాలు పాటిస్తూ 'గాట్' ఒప్పందం మీద సంతకాలు చేసినందున, గ్లోబలైజేషన్ కింద మల్టీ నేషనల్ కంపెనీలు ఈ భారత గడ్డ మీద వచ్చేసాయి. వాటి పోటీ ధాటికి తట్టుకోలేక మన కంపెనీలు వాటితో టై–అప్ అవడమో లేక అమ్ముడుపోవడటమో జరుగుగోంది.

ఇప్పుడు ప్రపంచ బ్యాక్ కొత్తగా షరతులు పెడుతూ అప్పులు ఇస్తోంది. ఆ షరతులు ఏవంటే... అంటూ ప్రదీప్ స్పీచ్ దంచుతూ పోయాడు.

ఇది విన్న వసంత సడెన్‌గా "ఇదంతా సరేగాని, రేపటి ప్రోగ్రాం కోసం లీవు అప్లికేషన్ పెట్టారా...? "

"ఏ ప్రోగ్రాం...? " ఏమీ తెలియనట్టు ఆశ్చర్యంగా వసంత ముఖంలోకి తొంగిచూశాడు.

"ఏమీ తెలియనట్టుగా నటిస్తున్నారెందుకు? రేపు సాయంత్రం మా చెల్లాయి మరిది పెళ్లికదా! రేపు ఉదయాన్నే బయల్దేరాలి కదా! మనం విజయవాడకు..."

"వద్దు వసంతా... ఈ పెళ్లి ప్రోగ్రాం క్యాన్సిల్ చేసుకుందాం."

"ఏం...? ఎందుకు? " ఆమె ఆశ్చర్యపోయి అడిగింది.

"ఈ మంత్ చాలా టైట్‌గా వుంది వసంతా! పెళ్లీ, పేరంటాలు అంటే షాపింగ్‌లు, గిఫ్టులు, ఈ హైదరాబాద్ నుంచి విజయవాడకు రానూపోను ఛార్జీలు కలుపుకొని చాలా ఖర్చు అవుతుంది ..."

వసంతకు కోపం వచ్చేసింది. ఆమె శరీరం బాండీలో వేసిన నూనె లాగా సల–సలా వేడెక్కింది. గబ–గబా బెడ్ రూంలోకి వెళ్లిపోయి తన బెడ్‌పైన కోపంతో వాలింది వసంత.

"పిల్లలు భోజనం చేశారా...? డ్రెస్ తీసి, లుంగీని చుట్టుకుంటూ నిద్రపోతున్న ఇద్దరు పుత్రులవైపు చూస్తూ అడిగాడు.

భోజనం చేయక?... ఇకా మీ కోసం రాత్రి 11–00 గంటల వరకు ఎదురు చూస్తుంటారా?" వసంతలోని కోపం ఇంకా పెరుగుతూ పోతోంది.

భోజనం చేయడానికి డైనింగ్ టేబుల్ వద్దకు సమీపించాడు ప్రదీప్. బెడ్‌రూంలో, కోపంతో పడుకొని వున్న వసంత వైపు చూశాడు. ఆమె వద్దకు సమీపించి ' భోజనం చేశావా వసంతా? ' అనడిగాడు.

"మీరు లేనిది ఎప్పుడైనా ఒంటరిగా భోజనం చేశావా...? " వసంత, ఎదురు ప్రశ్న వేసింది.

"లే వసంత, ఇద్దరం కలిసి భోజనం చేద్దాం" నమ్రతగా పిలిచాడు.


"నాకు ఆకలిగా లేదు, మీరే తినండి" కరాఖండిగా చెప్పింది.

"ఏం...? ఎందుకు? ఏమైంది నీకు...? ఈ రోజు ఇంతగా ఇరిటేట్ అయిపోతున్నావు?"

"నా చెల్లాయి మరిది పెళ్లి అంటే, మీకు ఇంత చులకనా...? షాపింగ్‌కు వెళ్దాం ఒక గిఫ్ట్ ఐటం, పిల్లలకు డ్రెసెస్ తీసుకుందాం, త్వరగా రండి అని ఆఫీసుకు వెళ్లే సమయంలో చెప్పినా... ఇంత ఆలస్యంగా తిరిగొచ్చారే... మళ్లీ పెళ్లికి వెళ్లడం క్యాన్సిల్ అంటారా... " వసంత బుసలు కొడుతూ మంచం మీదనుంచి లేచి కూర్చుంటూ అంది.

"నాకు ఎవరిపైనా చులకన భావం లేదు. డబ్బులు అయిపోయాయి వసంతా...!" నిస్సహాయుడిగా బెడ్ మీద కూర్చుంటూ అన్నాడు.

"శాలరీ అంతా ఏమి చేస్తున్నారు? నెలకు అయిదు వేలా అయిదువందలు...!" అని దబాయించింది.



"ఓహో! శ్రీమతి గారికి ఆ డౌట్ వచ్చిందా...? భర్త ఎక్కడ తాగుతున్నాడో... ఎక్కడ మితిమీరి ఖర్చులు చేసుకుంటూ డబ్బులు ఎక్కడ తగలేస్తున్నాడో... అవేదే కదా నీ డౌట్" నవ్వుతూ అన్నాడు.

"అలా అని కాదండీ! మీ 'పర్సనల్ క్యారెక్టర్' నాకు బాగా తెలుసు. అయినా... ఒక ఫంక్షన్‌కు అటెండ్ కానంతగా మీ జీతం సరిపోవడం లేదు అన్నదే నా డౌట్? " కొంచెం శాంతిస్తూ మళ్లీ "ఇప్పటి వరకు మనం ఒక ప్లాట్ కూడా కొనలేదు..." అంది.

"యస్! నువ్వొక పనిచేయి వసంత."

"ఏ పని?" కళ్లు వెడల్పు చేసుకుంటూ అడిగింది.

"వచ్చే మంత్ నుంచి నా నెట్ శాలరీ తీసుకొచ్చి నీ చేతిలో పెడతాను. దాన్ని నువ్వు ఎలా మన ఖర్చులకు సర్దుతావో, ఏ మేరకు మిగులు చూపిస్తావో నీ ఇష్టం..."

"సరే... అంటూ బెడ్ మీద నుంచి లేచి డైనింగ్ టేబుల్ వైపు నడిచింది వసంత. ఆమె మనసు ఇప్పుడు తేలికై ఒక కొత్త ఆశ చిగురించింది.

ప్రతి మనిషిలో ఏదో ఒక ఆశ వుంటుంది. మధ్య తరగతి జీవి అవసరమున్న వస్తువును తన వశం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తాడు. కానీ అది అందని మేడిపండులా వుంటుంది.

ప్రదీప్ ఒక ప్రైవేట్ కంపెనీలో 10సంవత్సరాల నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు.



అతను ప్రతి అడుగు శాస్త్రీయంగా ఆలోచనతో వేస్తాడు. ఆర్థిక విషయాల్లోనైతే అతను మరీ జాగ్రత్తగా అడుగు వేస్తాడు. ట్రేడ్ యూనియన్ యాక్టివిటీస్' లో చాలా చురుగ్గా పాల్గొంటాడు. యూనియన్ అన్నా, యూనియన్ యాక్టివిటీస్ అన్నా అతనికి పంచప్రాణాలు. యూనియన్ మీటిగం వుందంటే చాలు, ఇంటి లోపల ఎంత అర్జంటు వర్కు వున్నా విడచి పెడతాడు. కార్మిక శ్రేయస్సు కోరే తపన అతనిలో దాగి వుంది. కాబట్టే అతనిని యూనియన్ సెక్రటరీగా ఎన్నుకున్నారు.

"వసంత విషయానికొస్తే భర్తకు తోడూ- నీడగానే వుంటుంది. తనది ఆర్థికంగా బాధించే మనస్తత్వం కాదు. ఇంట్లో అన్ని పనులు తనే చేసుకొంటూ, పిల్లకు హోం వర్కు కూడా చెప్తుంది. ప్రదీప్ ఎం.కాం. వరకు చదువుకొంటే, వసంత బి.యస్.సి. పాసైంది. సంసారమనే సముద్రంలో జీవితమనే పడవను ఆనందంగా ఇద్దరు కలిసి నడుపుతున్నారు.

వసంత ఏనాడు ప్రదీప్ జీతం గురించి, ఖర్చుల గురించి లెక్కలు అడగలేదు. నేడు లెక్కలు అడిగింది అంటే, ఆమె మనసు తీవ్రంగా క్షోభించింది. ఆమె అభీష్టానికి వ్యతిరేకంగా, ఆమె తీయటి కలలకు విరుద్ధంగా ప్రదీప్ నిర్ణయం తీసుకోవడం వల్లే ఆమెలో వ్యతిరేకత జ్వలించింది.

సరిగ్గా నెల రోజులు గడిచాక వసంత ఎదురు చూస్తున్న ఆరోజు వచ్చేసింది. ఆ రోజు ప్రదీప్‌కు జీతాలిచ్చే రోజు. శాలరీతో ఇంట్లో అడుగు పెట్టిన ప్రదీప్‌కు చిరునవ్వుతో ఎదురైంది వసంత.

ప్రదీప్ తన టేబుల్ వద్దకు వెళ్లి కుర్చీలో కూర్చున్నాడు. వసంత కూడా ప్రదీప్ పక్కనున్న మరో కుర్చీలో కూర్చుంది. ప్రదీప్ తన డైరీ లోంచి పే-స్లిప్ తీసి వసంత చేతికిస్తూ అందులోని విషయాలను వివరించాడు. వసంతా అప్పట్లో మనం ఒక కలర్ టీవీ, అల్మారా తీసుకొన్నాంగా వాటికి సంబంధించిన కటింగ్ ఇది" అంటూ లెక్కలు చెప్పి వసంత మొహం లోకి చూశాడు. ఆమె ఏకాగ్రతతో వింటోంది.

'వసంతా... ఇప్పుడు ఈ డిడక్షన్స్ 1500 రూపాయలు పోను, నగదు నాలుగువేల రూపాయలు నీ చేతిలో పెడుతున్నా, వీటిని తీసుకొని నువ్వు ఈ మంత్ ఎలా మేనేజ్ చేస్తావో, ఎంత మిగుల్చుతావో నాకు తెలియదు నీకు తోచిన విధంగానే మేనేజ్ చేసుకో..." అంటూ ప్రదీప్ తన నెట్ శాలరీని వసంత చేతిలో పెట్టాడు.

ఉదయం లేవగానే వసంత క్యాలెండర్ తీసి మంత్ మార్చేసింది. ఆరోజు ఒకటో తేదీ. కొత్త నెల ప్రారంభం. స్నానం చేసి పూజ చేసింది. కాలింగ్ బెల్ వినగానే బయటి తలుపు తీసింది. పాల వాడు నిల్చొని వున్నాడు. అతని వద్దునుంచి పాల ప్యాకెట్ తీసుకొని అతని బిల్ 200 రూపాయలు



## అజయ్‌దేవగన్

### అజాగ్రత్త

ఈమధ్య అజయ్‌దేవగన్ తమ సొంత చిత్రం 'హిందుస్థాన్ కీ కసమ్' షూటింగ్‌లో క్లైమాక్స్ కోసం ఫైట్ సీను చేస్తూండగా స్లిప్ అయి పాదం ఫ్రాక్చరు చేసుకున్నాడు. దాంతో అజయ్, మనీషా కోయిరాలాతో కలిసి చేస్తున్న 'కచ్చే దాగే' సినిమా షూటింగ్ ఆవుకుని కూర్చో వలసి వచ్చిందని, డైరెక్టరు బంటీ లలోదియా మంటున్నాడు.

ఇచ్చేసింది. వెంటనే నోట్‌బుక్‌లో రాసుకొంది. ఆ తర్వాత పేపర్ బాయ్ వచ్చాడు. అతని వద్దనుంచి పేపర్ తీసుకొని 70 రూపాయలు బిల్ ఇచ్చేసింది. కొద్ది సేపటికి స్కూల్ ఆటో రిక్షా వచ్చింది. పిల్లలిద్దరూ తమ తమ బ్యాగ్స్ తో లంచ్ బాక్సులతో ఆటోలో వెళ్ళి కూర్చున్నారు. వసంత వచ్చి ఆటో డ్రైవర్‌కు 200 రూపాయలు ఆటోబిల్ ఇచ్చేసింది. ఇదికూడా తన నోట్‌బుక్‌లో రాసుకుంది.

ప్రదీప్ తన కార్యక్రమాలన్నీ ముగించుకొని లంచ్ బాక్సుతో తన మోపెడ్ మీద ఆఫీసుకు బయలు దేరాడు. ప్రదీప్ వెళ్ళిన వెంటనే వసంత ఇంటి అద్దె, కరెంట్ బిల్, నీటి బిల్లు కలుపుకొని 1200 రూపాయలు ఇంటి ఓనర్‌కు ఇచ్చి ఇది కూడా నోట్‌బుక్‌లో రాసుకుంది. అప్పుడే వచ్చిన గ్యాస్ సిలిండర్ బాయ్‌కు 170 రూపాయలు ఇచ్చి నోట్ చేసుకొంది.

రెండో రోజు శనివారం కాబట్టి, ప్రదీప్ ఆఫీసుకు సెలవు. పిల్లలను స్కూలుకు పంపించి తను, ప్రదీప్ కలిసి మోపెడ్ పైన మొదటగా పిల్లల స్కూలుకు బయలు దేరారు. అక్కడ ఇద్దరు పిల్లల స్కూలు ఫీజు 350 రూపాయలు కట్టి అక్కడినుంచి మార్కెట్‌కు వెళ్ళారు. నెలకు కావలసిన సరుకులు కొన్నారు. మొత్తం బిల్ 1210 రూపాయలు అయింది.

ఇంటిలోపల అడుగు పెట్టిన తర్వాత తన నోట్ బుక్‌తో ప్రదీప్ వద్దకు వచ్చింది.

'ఏమండీ...'

మాగజైన్ చదువుతున్న ప్రదీప్ చదవడం ఆపేసి వసంతవైపు చూశాడు.

'ఎంత మిగిలాయి వసంతా...?'

'600 రూపాయలు మిగిలాయండీ!'

'మరి నా మోపెడ్‌కు పెట్రోలు ఖర్చు...?' ప్రదీప్ అడిగాడు.

300 రూపాయలు పెట్రోలుకు పోను 300 మిగులుతున్నాయండీ ...'

"రేపటి మంచి నెలరోజుల వరకు వెజిటబుల్స్, అవసరమైతే పండ్లు, ఇతర ఖర్చులకో..." ప్రదీప్ ప్రశ్నించాడు.

వసంత మౌనం వహించింది. ఆమె లోని ధైర్యం సన్నగిల్లింది. ఆమెలో నిస్సహత చోటు చేసుకొంది. సమాజాన్ని పట్టి పీడిస్తున్న అధిక ధరలపైన, మధ్య తరగతి జీవన సరళిపైన వసంత 'రియలైజ్' అయి మౌనంతో ఉండిపోయింది.

'ఏమైంది వసంతా...?' ఇంత మౌనం వహించావు?'

'అయామ్ సారీ అండీ... నాకు తెలియక ఎప్పో వాగాను' ఆమె పెదవులు కదిలాయి.

'వసంతా! నువ్వు ఫీల్ అవ్వవలసిన అవసరం లేదు. ఇప్పటికైనా నువ్వు 'రియలైజ్' అయ్యావు. చూడు వసంతా, మనం 'మిడిల్ క్లాస్ ' వ్యక్తులం. ఏది చేయాలన్నా ఆలోచించి చేయాలి. ఒక 'ఫంక్షన్'కు వెళ్ళాలంటే రెండు మంచి మూడు వేల ఖర్చు. బయట చూస్తే ధరలు అంద నంత ఎత్తుకు పెరిగిపోతునే వున్నాయి. దానికి తగ్గట్టుగా జీతాలు పెరగడం లేదు. ఉల్లిగడ్డలు, మంచి నూనె ధరలు పెరగడం మన కళ్ళముందు కనిపిస్తూనే ఉంది. ధరలు పెరగడంలో బ్లాక్‌మార్కెటింగ్, వ్యాపార వర్గాల, ఇతర రాజకీయాల పాత్ర అమోఘం. కొద్ది మంది విధాన నిర్ణయాలు కొట్లాది ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతాయి.

వసంత వింటూవుంది. మళ్లీ ప్రదీప్ అందుకున్నాడు.

"వసంతా! ఈ రోజుల్లో ఒక మధ్య తరగతి కుటుంబానికి ఐదు వేలు సరిపోవడం లేదంటే, కింది తరగతి వాళ్ళు, రోజు కూలి పని చేసుకొని బతికే వాళ్ళు, వారి జీవితంలో ఎన్ని కష్టాలు పడుతున్నారో మనం గ్రహించాలి. ఒక చిన్న జలుబుతో ఫ్లూ వచ్చిందంటే చాలు 200 రూపాయల ఖర్చు. ఆ పై వ్యాధులు వచ్చాయంటే ఇక వైద్య ఖర్చుల గురించి చెప్పాల్సిన పరిస్థితే లేదు."

"మనం మన పిల్లలకు కాన్వెంట్–స్కూలులో చదివిస్తున్నాం. అందనివాటిని అందుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ నగరం విడిచి పెట్టి, ఈ ఉద్యోగం విడిచిపెట్టి మన గ్రామంలోకి వెళ్ళి బతకలేం. కాబట్టి ఇంటి అద్దెలు కంపల్సరీ. ..! వసంతా, నువ్వు 'ఫ్లాట్' గురించి అడిగావే...! అది ఈ నగరంలో మనకు అందని మేడి పండు..."

ఇదంతా వింటూ, 'సడన్'గా అడిగింది వసంత "ఏమండీ...! నన్నేక పని చేయమంటారా...?

'ఏమిటా పని...?

"నేను, ప్రైవేట్ టీచర్‌గా జాబ్ చేస్తాను!" ఆలోచనతో కూడిన నివేదన ప్రదీప్ ముందు పెట్టింది వసంత.

ప్రదీప్ ఒక్క క్షణం శ్వాస పీల్చుకుంటూ, " చూడు వసంతా! తమ సమస్యను అధిగమించ దానికి ప్రతి గృహిణి ముందుకు వస్తే, అసలు సమస్య వున్న వారికి పని లేకుండా పోతుంది. నువ్వు ఇంటి లోపల అన్ని రకాలుగా చేస్తున్న పని కూడా ఒక జాబే...

ఇద్దరూ లేచి లంచ్ చేయడానికి కదిలారు.

## మీనా

### బాధ

దక్షిణాది సినిమాలో వచ్చిన ఛాన్సుల్ని చాలా వరకు మిస్ కాకుండా ఎడా పెడా చేసేసిన మీనా, డేటు కుదరక వదిలేసిన సినిమాలు సూపర్ డూపర్ హిట్లు అయ్యేసరికి తెగ బాధ పడిపోతోంది. అలా వదిలేసిన సినిమాలు మణిరత్నం 'దొంగ–దొంగ', శంకర్ 'జెంటిల్‌మెన్' ఫాజిల్ హరికృష్ణాస్ వగైరాలట. పోనిద్దూ అంతా మన మంచికే అని సరి పెట్టుకుంటే పోయే!

